# శ్రీ ఆదిశంకరాచార్యులవారి

# వివేకచూడామణి - 5



: వ్యాఖ్యాత :


**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

## శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 98862 65225**



పూజ్య గురుదేవులు
జ్ఞానప్రపూర్ణ
శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)
వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట
Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716
Email : care@srichalapathirao.com
Visit www.srichalapathirao.com to listen Pravachanas

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం............................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' ........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు .......................... 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ............................ 100/-
11. కేనోపనిషత్తు ......................................100/-
12. కైవల్యోపనిషత్తు ................................ 150/-
13. కఠోపనిషత్తు .................................. 350/-
14. ముండకోపనిషత్తు .............................. 200/-
15. మాండూక్యోపనిషత్తు ........................... 200/-
16. ముక్తికోపనిషత్తు ............................. 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ........................ 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ........................ 300/-
19. గీతమాలిక ........................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) .............. 2000/-

**మొత్తం 44 గ్రంథములు (postal charges) తో కలిపి – 6,950/-**

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

# వివేకచూడామణి - 5

**ఉపోద్ఘాతం:-**

**మానవుని దుఃఖానికి కారణం దేహం, జన్మరావటం.**

**దానికి కారణం - కర్మలు.**

**కర్మలకు కారణం ఆలోచనలు.**

**ఆలోచనలకు కారణం కోరికలు.**

**కోరికలకు కారణం (వాసనలు) కొరతలు.**

**కొరతలకు కారణం పరిమిత జీవుడనని భావించటం.**

**పరిమితజీవుణ్ణని భావించుటకు కారణం 'పరిపూర్ణ ఆత్మను నేను' అని తెలియకపోవటం (అజ్ఞానం).**

**కనుక మన దుఃఖాలకు మూలకారణం 'ఆత్మనని తెలియని అజ్ఞానమే"**

**కనుక "నేను ఆత్మనని" తెలుసుకొని అనుభూతి చెందటమే సమస్త దుఃఖాల నుండి విముక్తికి ఏకైకమార్గం. ఆ అనుభూతి ఎలా కలుగుతుంది? ఎప్పుడు కలుగుతుంది? 'సమాధి'లో**

## I సమాధి - అభ్యాసం

**- అజ్ఞానం ఎలా నశిస్తుంది?**

**శ్లో|| అజ్ఞాన హృదయ గ్రంధే ర్నిశ్శేష విలయస్తదా|**
**సమాధినా వికల్పేన యదా ద్వైతాత్మ దర్శనం|| 354**

**ప్రతి:-**

అవికల్పేన=సంకల్ప వికల్పాలు లేని; సమాధినా=సమాధిస్థితిలో; యదా అద్వైత ఆత్మదర్శనం=ఎప్పుడు అద్వైత ఆత్మదర్శన మవుతుందో; తదా=అప్పుడు; అజ్ఞాన హృదయగ్రంథే=అజ్ఞాన హృదయగ్రంథులు; నిశ్శేషవిలయః=పూర్తిగా నశించిపోతాయి.

**వ్యాఖ్య:- (i) అజ్ఞాన హృదయగ్రంథే:-** మానవులందరిలోను ఉన్నది అజ్ఞానమే. 'ఆత్మను నేను' అని తెలియని అజ్ఞానమే.

నేను పరిపూర్ణమైన ఆనందస్వరూపమైన ఆత్మను, నిరాకారము, సర్వవ్యాపకము, సూక్ష్మాతి సూక్ష్మము, చైతన్యస్వరూపము, జ్ఞానస్వరూపము అయిన నిత్యమైన ఆత్మను అని తెలియకపోవటమే అజ్ఞానం. ఈ అజ్ఞానం కారణంగా, ఆనందస్వరూపమును అని తెలియని కారణంగా పరిమితులమై, జీవుడిగా, అనాత్మగా, అల్పుడిగా, దుఃఖపూరితుడుగా భావిస్తూ బాధపడుతూ ఉంటాం. ఈ అల్పత్వాన్ని, అపరిపూర్ణతను, దుఃఖాన్ని తొలగించుకొని శాశ్వత ఆనందాన్ని, పరమశాంతిని పొందాలనే తపతపతో ఎన్నో ప్రణాళికలు వేస్తుంటాం. ఎన్నో ఆలోచనలు చేస్తుంటాం, ఎన్నో కోరికలు కోరుకుంటాం. ఇలా బుద్ధిలో కోరికలు పుట్టగానే ఆ కోరికలు తీర్చుకొనేందుకు మనస్సు మార్గాలు వెతుకుతుంది, తగిన ఆలోచనలు చేస్తుంది. ఈ ఆలోచనలే శరీరాన్ని కర్మరంగంలోకి దించుతాయి. ఈ కర్మలవల్ల సుఖదుఃఖాది అనుభవాలు కలుగుతున్నాయి.

ఈ విధంగా (i) ఆనందస్వరూప ఆత్మను అని తెలియని అజ్ఞానం,

(ii) ఈ అజ్ఞానం వల్ల జీవభావం - దానితో బుద్ధిలో అనేక కోరికలు,

(iii) ఈ కోరికలను తీర్చుకొనుటకు అనేక ఆలోచనలు, ప్రణాళికలు -

(iv) ఈ ఆలోచనలకు అనుగుణంగా శరీరము - ఇంద్రియాలు చేసే (కర్మలు) పనులు -

(v) ఈ కర్మల కారణంగా వచ్చే సుఖదుఃఖ అనుభవాలు - వీటినే వేదాంత పరిభాషలో అజ్ఞాన హృదయగ్రంధులు అంటారు.

(i) మానవుడి యొక్క సమస్త దుఃఖాలకు కారణమైన ఈ అజ్ఞానం - మొత్తం పూర్తిగ - నిశ్శేషంగా అంతమైపోవాలి. అది అంతమైతేనే దుఃఖం అంతం. పరిపూర్ణ ఆనందం లభ్యం.

(ii) 'నేను ఆత్మను' అని తెలియని అజ్ఞానం ఎలా అంతమవుతుంది? "నేను ఆత్మను" అనే జ్ఞానం కలగాలి. అనుభవపూర్వకంగా కలగాలి. ఎలా కలుగుతుందీ అనుభవం? మనస్సు పూర్తిగ ప్రాపంచిక విషయాకర్షణల నుండి, భోగాసక్తి నుండి విడుదల పొంది; ప్రశాంతమై; ఏకాగ్రమై - అన్ని ఆలోచనలు అంతమై నిస్సంకల్పస్థితి లేదా భావాతీత స్థితి లేదా సమాధిస్థితిలో ఉండిపోతే 'నా నిజస్వరూపం ఆత్మస్వరూపం' అని అవగతమవుతుంది. దానితో అజ్ఞానం తొలగుతుంది; హృదయగ్రంధులు విడిపోతాయి; దానితో సమస్త దుఃఖాలు తొలగిపోతాయి. కనుక అట్టి సమాధిస్థితిని - సంకల్పరహిత స్థితిని - భావాతీత స్థితిని పొందాలి.

(iii) ఇట్టి స్థితిని ఎలా సాధించగలం? ఏమిటి సాధన?

(A) నిత్యమూ కొద్దిసేపు మనస్సుని ఎట్టి ఆలోచనల వైపు కదలకుండా నిశ్చలంగా, శాంతంగా ఉంచటానికి ప్రయత్నం చేయాలి. సాధన చేయాలి.

(B) అలా చేయగా చేయగా కొంతకాలానికి మనస్సు ప్రశాంతమై నిలిచిపోతుంది. ఎట్టి ఆలోచనలు - సంకల్పాలు ఉదయించవు. అట్టిస్థితిలో పరమసత్యమైన ఆత్మ అనుభవంలోకి వస్తుంది. ఇదే ఆత్మానుభూతి. ఆత్మదర్శనం. ఈ ఆత్మదర్శనంతో అజ్ఞానగ్రంధులు నశిస్తాయి.

- సమాధిస్థితిలో కలిగే ఆత్మానుభూతి వల్ల దుఃఖాలు ఎలా తొలగుతాయి?

**శ్లో||** త్వమహ మిద మితీయం, కల్పనా బుద్ధిదోషాత్
ప్రభవతి పరమాత్మని, అద్వయే నిర్విశేషే|
ప్రవిలసతి సమాధౌ, అస్య సర్వో వికల్పో
విలయన ముపగచ్ఛేత్, వస్తుతత్త్వా వధృత్యా || 355

**ప్రతి:-**

బుద్ధి దోషాత్=బుద్ధిలోని దోషాలవల్ల; త్వం, అహం, ఇదం, ఇతి= నీవు, నేను, ఇది, అనే; అయం కల్పనా=ఈ కల్పనలు; ప్రభవతి= పుడుతున్నాయి; సమాధౌ=సమాధిస్థితిలో; అద్వయే పరమాత్మని= అద్వయమైన పరమాత్మ (స్వయంగా); ప్రవిలసతి=ప్రకాశించటం వల్ల; వస్తుతత్త్వ=బ్రహ్మయొక్క యదార్ధ తత్త్వాన్ని; అవధృత్యా= గ్రహించటంతో; అస్య=(బుద్ధిదోషాల వల్ల కల్పించబడ్డ) ఈ; సర్వవికల్ప=సమస్త వికల్పాలు (కల్పనలు); నిర్విశేషే= నిశ్శేషంగా; విలయనం ఉపగచ్ఛేత్=నాశనమైపోతాయి.

**వ్యాఖ్య:-** నిజంగా ఆత్మ ఆనందస్వరూపం. పరిపూర్ణం. అది అద్వయం. అంటే రెండవదేదీ లేదు. ఉన్నదది ఒక్కటే. మరి కనిపించే

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం..................................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..................100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ................ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ....................200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' .........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ................................. 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ........................................ 100/-
11. కేనోపనిషత్తు ...................................................100/-
12. కైవల్యోపనిషత్తు ............................................. 150/-
13. కఠోపనిషత్తు ................................................ 350/-
14. ముండకోపనిషత్తు ............................................ 200/-
15. మాండూక్యోపనిషత్తు ....................................... 200/-
16. ముక్తికోపనిషత్తు ............................................. 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ...................................... 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ...................................... 300/-
19. గీతమాలిక ........................................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) ................... 2000/-

**మొత్తం 44 గ్రంథములు (postal charges) తో కలిపి – 6,950/-**

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR** **us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**